క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక


బలరాంరావు, అధ్యక్షుడు

ఖానాపురం : మండలంలోని రంగాపురం గ్రామంలో కోదండ రామాలయం ఆలయ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బలరాంరావు, ఉపాధ్యక్షులుగా శ్రీని వాస్, యాకయ్య,సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా పిండి కుమార్, కార్యదర్శులుగా శ్రీని వాస్, కొమ్మాలు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బందారపు శ్రీనివాస్, పబ్బతి శ్రీను, కోశాధికారిగా వాసుదేవ్, సలహాదారులుగా మాచర్ల కొమ్మాలు, తక్కళ్లపల్లి బాబురావు, ఎర్రబెల్లి నర్సింహారావు, సత్యనారాయణరావు, కత్తి బాబు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పాపారావు, బాబురావు, ఎర్రబెల్లి శ్రీనివాసరావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ తనిఖీ



దుగ్గొండి : మండలంలోని గిర్నిబావి నర్సరీని ఎంపీడీఓ లెక్కల అరుంధతి బుధవారం తనిఖీ చేశారు. నర్సరీలో మొత్తం ఎన్ని మొక్కలు పెంచుతున్నారు. జామ, నిమ్మ , నీడ నిచ్చే మొక్కలతో పాటు పూల మొక్కలు పెంచుతున్న పంచాయతీ కార్యదర్శి వేణుకుమార్‌ను అభినందించారు. ప్రజలకు అవసరమయ్యే మొక్కలు పెంచడం సంతోషంగా ఉందన్నారు. వచ్చే జూన్, జులై మాసాల వరకు మొక్కలను జాగ్రత్తగా పెంచాలని సూచించారు. ఎంపీడీఓ వెంట కారోబార్ ముస్కు రాజు, సిబ్బంది ఉన్నారు.

టీజీపీఎస్ ద్వారా జూనియర్ లెక్చరర్‌గా ఎంపిక



పర్వతగిరి : మండల కేంద్రానికి చెందిన ఎన్నమనేని వేణు టీజీపీఎస్ ద్వారా వెలువడిన జూనియర్ లెక్చరర్ నోటిఫికేషన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికవడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం రవీంద్ర భారతిలో జరిగిన నియామకపత్రాల పంపిణీలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఆయన ఇక నుంచి హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వర్తించనున్నారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ తనకు ఎంతో ఇష్టమైన అధ్యాపక వృత్తిలో సొంత జిల్లాలో తన సేవలు అందించడం ఆనందంగా ఉందన్నారు.

కేశవాపురంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం



దుగ్గొండి : మండలంలోని కేశవాపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు బుధవారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. తొలిరోజు అర్చకులు దేశికన్‌చార్యులు, లక్ష్మీనర్సింహరంగాచార్యుల ఆధ్వర్యంలో వేదబ్రాహ్మణోత్తములు సామూహిక విష్ణుసహస్ర స్తోత్రపారాయణము, అనుజ్ఞాస్వీకరణ, శ్రీవిష్వక్సేనారాధనము, స్వస్తి పుణ్యాహవచనము, రుత్విగ్వరణము, మృత్సంగ్రహణము, ధ్వజాదివాసము, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించారు. తొలిరోజు బ్రహ్మోత్సవాలకు లక్ష్మీపురం, బంధంపల్లి, నీరుకుళ్ల, పెంచికలపేట గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వ్యాపారవేత్తలు కంది జితేందర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, ఆలయ ఈఓ కిరణ్‌కుమార్, భజన మండలి భక్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని బాపునగర్ గ్రామానికి చెందిన లచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. కాగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డిలతో పాటు నాయకులు పరామర్శించారు. మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో నాయకులు రమేష్, యాకయ్య, హరీష్, రామచంద్రునాయక్, రాజేందర్, బాలు, భాస్కర్, తదితరులు ఉన్నారు.

సేవలు మరింత పటిష్టం

- అంగన్‌వాడీ సెంటర్‌కు హాజరు తప్పనిసరి
- ఫేస్ అథెంటిఫికేషన్‌తో బాలామృతం
- మండలంలో 45 కేంద్రాలు


ఫేస్ అథెంటిఫికేషన్ ద్వారా నమోదు చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు

ఖానాపురం : అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవలను మరింత పారదర్శకంగా నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. కేంద్రాలకు లబ్ధిదారులు నేరుగా వచ్చి తీసుకుంటేనే సరుకులు అందించాలని స్పష్టంగా ఆదేశాలు జారీ చేసింది. ఎలాంటి ఇబ్బందులు, అక్రమాలు చోటుచేసుకోకుండా పటిష్టం చేస్తోంది. ఇందులో భాగంగా ఆయా కేంద్రాల్లో ప్రత్యేక యాప్‌ల ద్వారా లబ్ధిదారులకు సరుకులు అందించాలని రెండు నెలల నుంచి ఫేస్ అథెంటిఫికేషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి అమలు చేస్తుంది. మండల వ్యాప్తంగా 45 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 137 మంది గర్భిణీలు, 142 మంది బాలింతలు, 1002 మంది 0 నుంచి 6 సంవత్సరాల వయస్సు కలిగిన లబ్ధిదారులు ఉన్నారు. వీరందరికీ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరుకులు సక్రమంగా అందించడానికి పోషణ్ అభియాన్ యాప్‌ను రూపొందించారు. దీంట్లో లబ్ధిదారులకు అందించే సరుకుల వివరాలను నమోదు చేస్తున్నారు. అయితే దీనికి అదనంగా కేంద్ర ప్రభుత్వం రెండు నెలల క్రితం ఫేస్ అథెంటిఫికేషన్ సౌకర్యాన్ని తీసుకొచ్చింది. లబ్ధిదారుల ఫొటోలను ఈ యాప్‌లో నమోదు చేసి పారదర్శకంగా నిర్వహించడానికి శ్రీకారం చుట్టింది. గతంలో ఉన్న పోషణ్ అభియాన్ యాప్‌లోనే పోషణ్ ట్రాకర్ అని సేవలను జోడించింది. దీంతో బాలామృతం తీసుకోవడానికి వచ్చే మహిళలకు సంబంధించిన ఫొటో, ఆధార్‌కార్డు, సెల్‌ఫోన్ నంబర్ రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన తర్వాత అథెంటిఫికేషన్ ముగిసినట్లు అంగన్‌వాడీలు నిర్ధారిస్తారు. ఇలా ప్రతీ నెలా బాలామృతంను ఫేస్ అథెంటిఫికేషన్ ద్వారానే అందించడం ప్రారంభించారు. త్వరలోనే ఇతర సేవలన్నింటిని ఫేస్ అథెంటిపికేషన్ ద్వారానే చేపట్టే అవకాశం ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. కాగా ఇప్పటికే సేవలు ప్రారంభం కాగా మారుమూల ప్రాంతాల్లో సాంకేతిక సమస్య తలెత్తుతుండటంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో కాస్తా ఇబ్బందులు పడుతున్నారు.

అథెంటిఫికేషన్‌తోనే సరుకులు



ఉన్నతాధికారుల ఆదేశాలతో మండలంలో సేవలు ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం బాలామృతంను ఫేస్ అథెంటిఫికేషన్ ద్వారానే అందిస్తున్నాం. కేంద్రాల్లో వంద శాతం యాప్ ద్వారా నమోదు చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల్లో సాంకేతిక సమస్యలు వచ్చినప్పటికీ అధిగమించి సరుకులు అందిస్తున్నాం.

– మాధవి, సూపర్‌వైజర్, ఖానాపురం

అనుమతులు లేకుండా నీటిని మళ్లించొద్దు

- తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్‌నాయక్


రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

రాయపర్తి : రైతులు సొంత పనుల కోసం ఎస్సారెస్పీ నీటిని అనుమతులు లేకుండా మళ్లించకూడదని తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్‌నాయక్ సూచించారు. బుధవారం మండలకేంద్రంలోని రైతువేదిక భవనంలో కలెక్టర్ సత్యశారద ఆదేశాల మేరకు మండలంలోని గట్టికల్, పానీష్‌తండా, జయరాంతండా, ఊకల్ గ్రామ రైతులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. కొంతమంది రైతులు తమ సొంత పనులకోసం కాల్వలను తొలగిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదుల మేరకు రైతులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కాల్వ మరమ్మతులో భాగంగా రైతుల విన్నపం మేరకు కలెక్టర్‌కు నివేదిక పంపించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఓ గుమ్మడి వీరభద్రం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి


మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ రవిశంకర్

- మండల స్పెషల్ ఆఫీసర్ రవిశంకర్

గీసుకొండ : వేసవికాలం దృష్ట్యా మండలంలో ఎక్కడా తాగునీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని మండల స్పెషల్ ఆఫీసర్ రవిశంకర్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో తాగునీరు, ఉపాధిహామీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తదితర పనులపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ నీరు అందని గ్రామాల్లో బావులను అద్దెకు తీసుకోవడం, బోర్లను రిపేరు చేయడం, ట్యాంకర్లతో నీటిని అందించడానికి పంచాయతీ కార్యదర్శులు ప్రతిపాదనలు చేయాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచాలన్నారు. కొమ్మాల జాతరలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, కొనాయమాకులలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టాలన్నారు. ఎంపీడీఓ వెన్న కృష్ణవేణి, తహసీల్దార్ రియాజుద్దీన్, ఏఈ వేణు, కార్యాలయ సూపరింటెండెంట్ కమలాకర్, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

- ఎంపీడీఓ రవీందర్


మాట్లాడుతున్న ఎంపీడీఓ రవీందర్

సంగెం : వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎంపీడీఓ రవీందర్ కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీకేజీలు లేకుండా చూడాలని మోటార్ల మరమ్మతులు లేకుండా చూడాలన్నారు. ఏదైనా గ్రామంలో తాగునీటి ఎద్దడి ఉంటే అద్దెబావులు తీసుకుని నీటి సరఫరా చేయాలన్నారు. ఈ నెల 21 నుంచి సంగెం, గవిచర్లలో పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయని తాగునీటి వసతి కల్పించాలన్నారు. సమస్యను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దృష్టికి తీసుకుని పోవాలన్నారు.ఉపాధిహామీ కూలీల సంఖ్యను పెంచాలన్నారు. ఎల్ఆర్ఎస్ గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీఓ కొమురయ్య, ఏఈలు రాజు, అభిరామ్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా చట్టరీత్యా నేరం


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం ఈశ్వర్

నర్సంపేట : మానవ అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని ఏపీఎం ఈశ్వర్ అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఆశాజ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో మానవ అక్రమ రవాణాపై బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ప్రపంచ వ్యాప్తంగా మూడో అతిపెద్ద వ్యవస్థీకృత నేరంగా కొనసాగుతుందన్నారు. గ్రామస్థాయిలో ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలను దత్తత తీసుకునే విషయంలో చట్టపరంగా వ్యవహరించాలన్నారు. అక్రమ రవాణాను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు హైమ, లక్ష్మి, మమత, మంజుల, సుజీత, మాణిక్యం, కట్టయ్య, కుమారస్వామి, హైమ, ఆమని, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

‘పది’లో ఉత్తమ ఫలితాలు సాధించండి


పరీక్షప్యాడ్లు అందుకున్న విద్యార్థులతో ప్రొఫెసర్ గుగులోత్ రాజు

నల్లబెల్లి : పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన స్థానిక హైస్కూల్ విద్యార్థులకు గోల్డ్ మెడల్ అందిస్తానని పాఠశాల పూర్వ విద్యార్థి, డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ గుగులోత్ రాజు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో, ప్రణాళికాయుతంగా చదువుతూ మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు భవిష్యత్‌లో పాఠశాలలో మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. అనంతరం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వసంత, దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి


మాట్లాడుతున్న ప్రతినిధులు

రాయపర్తి: ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఉప్పలయ్య, పీఎస్ హెచ్‌ఎం ఎం.స్వాతి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో పోషణ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐరన్, అయోడిన్ లోపం తలెత్తకుండా చూసుకోవాలన్నారు. పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా జీవనం కొనసాగిస్తారన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యపు అలవాట్లపై కొన్ని ప్రశ్నలు వేయగా సమాధానాలు చెప్పిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మాధవీలత, విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, జిల్లా కోఆర్డినేటర్ నల్లబెల్లి రాజు, విజయ్, శివాజీ, నరేష్, లింగమూర్తి, ఉష, కార్తీక్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..


ఖానాపురం : స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


నల్లబెల్లి : హెచ్‌ఎం, ఉపాధ్యాయులతో విద్యార్థులు

నల్లబెల్లి : మండలం కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన స్వ యం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను మరిపించేలా తరగతులను బోధించి ఆకట్టుకున్నారు. ఎంఈఓగా మహేశ్వరి, హెచ్‌ఎంగా గౌరై వర్షిణి, ఉపాధ్యాయులుగా సుష్మిత, సాత్విక్, స్పందన, సమీర, సన, వసీంపాషా, పవన్, సాయి, రామ్‌చరణ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం లడే రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, అధికారుల విధులపై విద్యార్థులకు అవగాహన కల్పించి చైతన్యం చేసేలా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు తెలిపారు.

ఖానాపురం : మండలంలోని మంగళవారిపేట ప్రభుత్వ పాఠశాలలో స్వయంపరిపాలన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎంగా శ్రావణి, ఎంఈఓగా సిరి, ఉపాధ్యాయులుగా వైష్ణవి, నిహారిక, యమున, రష్మిశ్రీ, శివలు వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్రనేత కందికట్ల విజయ్‌మాదిగ


రాయపర్తి : నిరసన దీక్షలో మాట్లాడుతున్న విజయ్‌మాదిగ

రాయపర్తి : సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాదిగలకు ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్రనేత కందికట్ల విజయ్ మాదిగ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజు మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ, త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు మంత్రి పదవులు కేటాయించాలని కోరుతూ చేపట్టిన నిరసన దీక్షలో విజయ్‌మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ప్రభుత్వ ఉద్యోగాలు నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు కందికట్ల శ్రీనివాస్ మాదిగ, గాదె సురేష్‌మాదిగ, తాటికాయల మహేష్, ఐత చరణ్, గాదె యాకయ్య, సందీప్, అజయ్ పాల్గొన్నారు. ఈ దీక్షకు మల్యాల నర్సింహమూర్తి, నూనె అనిల్‌లు మద్దతు తెలిపారు.

వర్గీకరణ తర్వాత నియామకాలు చేపట్టాలి

సంగెం : ఎస్సీ వర్గీకరణ తర్వాత ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాతాళ్ల రమేశ్ డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్, మండల అధ్యక్షుడు దామెర కిషోర్, ప్రధాన కార్యదర్శి రాజు, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధత చేయకముందే ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపట్టడం తగదని వర్గీకరణ అమలు చేశాకే నియామకం చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా ధర్మయ్య, సింగారపు రమేష్ ఆధ్వర్యంలో దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగాల్లో తమ వాటాలు తమకు ఇచ్చిన తదుపరి మాత్రమే నియమించాలన్నారు. మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. దీక్షలో నాయకులు బొట్ల కనకరాజు, భాస్కర్, అనిల్, పెళ్లి వెంకన్న, హరిప్రసాద్, యాకయ్య, రాజు, శ్రీకాంత్, మనోజ్ పాల్గొన్నారు.


సంగెం : మాట్లాడుతున్న చాతాళ్ల రమేశ్


పర్వతగిరి : మాట్లాడుతున్న మాసాని గోపాల్

మహిళా ఉద్యోగులకు సన్మానం


సన్మానం పొందిన మహిళా ఉద్యోగులతో అధికారులు

గీసుకొండ : మండలంలోని పలు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులను ప్రపంచ మహిళా దినోత్సవ ఉత్సవాల సందర్భంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సన్మానించారు. తహసీల్దార్ ఎండీ.రియాజుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలులో మహిళా ఉద్యోగుల టీం వర్క్ బాగా పని చేస్తోందని అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెన్న కృష్ణవేణి, ఎంపీఓ ఆడెపు ప్రభాకర్, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ కమలాకర్, ఉపాధి హామీ ఏపీఎం చంద్రకాంత్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

వర్ధన్నపేట : ఎదురుగా కారు అతివేగంగా వస్తూ ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. వర్ధన్నపేట పట్టణ శివారు డీసీ తండాకు చెందిన వీరన్న తన కూతురును వర్ధన్నపేటలోని పాఠశాలలో దింపి తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో పట్టణ శివారు బావని కుంట తండా సమీపంలో వరంగల్ -ఖమ్మం జాతీయ రహదారిపై ఓ కారు ఎదురుగా అతి వేగంగా వస్తూ బైక్‌ను నడుపుతున్న వీరన్నను ఢీ కొట్టడంతో కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వరంగల్ 108 ద్వారా వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్


ఇఫ్తార్ విందులో కమిషనర్ సుధీర్‌కుమార్

వర్ధన్నపేట: మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ అని స్థానిక మునిసిపల్ కమిషనర్ సుధీర్‌కుమార్ అన్నారు. ఐనవోలు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న పట్టణానికి చెందిన మల్లయ్య బుధవారం ముస్లిం సోదరులకు వర్ధన్నపేట జామా మసీదులో ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముఖ్య అతిథిగా హాజరైన సుధీర్‌కుమార్ మాట్లాడుతూ ముస్లింలు సోదరభావంతో రంజాన్ మాసాన్ని ఎంతో భక్తి భావంతో జరుపుకుంటారని హిందువులు స్నేహపూర్వకంగా కలిసి ఎంతో ఆనందోత్సాహాల మధ్య జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు జలీల్, అన్వర్, అజీజ్, ఎండీ అఫ్సర్ పాల్గొన్నారు.